https://vijayamdaily.com

# విజయం


అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 07

బుధవారం / ఆగస్టు 24 / 2022

https://vijayamdaily.com



## తెలంగాణలో మావోల ప్రజాకోర్టు

# కలకలం...

- చర్ల అడవుల్లో ప్రజాకోర్టు నిర్వహించిన నక్సల్స్..
- జీవన్ అనే మాజీ నక్సల్ ను కిడ్నాప్ చేసి పోలీస్ ఇన్ ఫార్మర్ గా ఆరోపణలు..
- మొదటి తప్పుగా భావించి క్షమాభిక్షతో వదిలేసిన మావోయిస్టులు..
- ప్రజాకోర్టులో నిర్వహణలో పాల్గొన్న మావోయిస్టు నేతలు ఆజాద్, అరుణ, మధు, రజిత తదితరులు



(ఫైల్ ఫోటో)

**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 23(విజయంన్యూస్):** తెలంగాణలో మావోయిస్టుల కలయికలు మళ్లీ మొదలైయినట్లు కనిపిస్తోంది.. ఒక వైపు తెలంగాణ రాష్ట్రంలో మావోల అలజడి తగ్గిపోయిందని తెలంగాణ పోలీసులు చెబుతున్నప్పటికి మరో వైపు మావోయిస్టులు తమ ఉనికిని కాపాడుకుంటూనే ఉన్నారనేది ఈ రోజు సంఘటనే ప్రధాన సాక్ష్యంగా నిలిచింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల సమీపంలోని అడవుల్లో మావోయిస్టులు ప్రజా కోర్టు నిర్వహించినట్లు ప్రచారం జరుగుతోంది. మాజీ నక్సలైట్ జీవన్ పోలీస్ ఇన్ ఫార్మర్‌గా భావించిన మావోయిస్టులు మంగళవారం

- మిగతా 2లో



## అభివృద్ధికి చిరునామ కేసీఆర్

- కేసీఆర్‌కు మనమంతా అండగా నిలవాలి
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల వెనుక నాయకుల కష్టం
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం, ఆగస్టు 23(విజయంన్యూస్):** దేశంలో మరెక్కడా కేసీఆర్ లా అభివృద్ధిని కాంక్షించే సీఎం ఉండరని, ఆయన పేదల పక్షపాతి అని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ తో కలసి 122 మందికి రూ. 47,71,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల పెన్నిదని, పేద వర్గాల వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న దేశంలో ఏకైక సీఎం కేసీఆర్ కు మనమంతా అన్ని విధాలా అండదండగా ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ కు మరింత మద్దతుగా నిలవాలన్నారు. దేశంలో ఎక్కడా కూడా కేసీఆర్ లాంటి అభివృద్ధికారక సీఎం ఉండరని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా చేసిన ఘనత ఒక్క కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పేదలను, రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి సీఎంఆర్ఎఫ్ చెక్కు వెనుక ఆ ప్రాంత నాయకుడి కష్టం, కృషి దాగుంటుందని అన్నారు. స్థానిక నాయకత్వం అవిరళ కృషి వల్లనే నేడు పేదలకు ఇంత భారీ ఎత్తున సీఎంఆర్ఎఫ్ సాయాన్ని అందించగలుగుతున్నామన్నారు.

- మిగతా 2లో



## కనులపండుగగా 'పువ్వాడ' వారి వివాహ రిసెప్షన్

- జన సంద్రాన్ని తలపించిన వేడుక.
- వెల్లల్లో హాజరైన వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు..
- మంత్రి తనయుడు నయన్, అపర్ణల వివాహ రిసెప్షన్‌తో మురిసిన ఖమ్మం..

**ఖమ్మంప్రతినిధి,ఆగస్టు 23(విజయం న్యూస్):** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, వసంతలక్ష్మీ దంపతుల తనయుడు డాక్టర్ పువ్వాడ నాయన్ రాజ్, అపర్ణ ల వివాహ రిసెప్షన్ వేడుక వైభోపేతంగా జరిగింది.. మంగళవారం ఖమ్మం టేకులపల్లిలో మమత ఎడ్యుకేషనల్ సంస్థల స్థలంలో జరిగిన రిసెప్షన్ వేడుక అత్యంత కనులవిందుగా జరిగింది. ఈ వేడుకలకు వివిధ ప్రజాప్రతినిధులు,

- మిగతా 7లో

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## ఖమ్మంలో ధర్నా

**కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు**

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 23(విజయం న్యూస్):** మోడీ - కేడీ పాలనలో పెరిగిన పెట్రోల్ నిత్యావసర ధరలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం పట్టణంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ కాంగ్రెస్ ఆదేశాల మేరకు నేడు ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ పార్టీ




అధ్యక్షులు మహమ్మద్ జావిద్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనం నుంచి ప్రధర్శనగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా చేసిన అనంతరం కలెక్టర్ వి.పి.గౌతమ్ కు వినతిపత్రాన్ని అందించారు.

- మిగతా 2లో




## ఆర్టీ(ఛీ) బస్టాండ్..

- నిరుపయోగంగా ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం....
- ఆదాయం పైనే ఆశ.... సౌకర్యాల కల్పన ఎక్కడ...
- ఎవరికీ పట్టని ప్రయాణికుల ఇబ్బంది.....

**చంద్రుగొండ ఆగస్టు 23(విజయం న్యూస్):** అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృధా అవుతుంది. ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రంలో నిర్మించిన ప్రయాణ ప్రాంగణం ఈ విషయం ఇట్టే అర్థమవుతుంది. 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో నాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదగా బస్టాండ్ ప్రారంభోత్సవం జరిగింది. నేటికీ బస్టాండ్ నిర్మించి

- మిగతా 7లో



## విద్యా సంస్థల బంద్ విజయవంతం

**ఏన్కూరు, ఆగస్టు 23(విజయం న్యూస్):** దళిత విద్యార్థి మృతికి సంతాపంగా మండలంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలు చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైనది. ఈ మేరకు మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు బంద్ పాటించాయి. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పూర్ణకంటి నాగరాజు మాదిగ మాట్లాడుతూ దేశంలో దళితులకు, గిరిజన వర్గాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్షతను కొనసాగించటం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర్ల వీరయ్య మాదిగ, మాచర్ల శ్రీను మాదిగ, చాపలమడుగు కృష్ణ మాదిగ, మంగళపూడి రాజ్ కుమార్ మాదిగ, కొరకొప్పుల శ్రీను మాదిగ, పిల్లలమర్రి రాకేష్ మాదిగ, రాజా, నరేష్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల 30వ రోజు నిరవధిక సమ్మె.

**తల్లాడ ఆగస్టు 23 విజయం న్యూస్:** తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడలో నిరవధిక 30వ రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ 30 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రి సారు మా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.వీఆర్ఏలకు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన



విధంగా పే స్కేలును వెంటనే విడుదల చేయాలని, 55 ఏళ్లు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, వారికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ పాలనలో నిత్యం రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తున్నారని, తక్షణమే ఆ సమస్యలను నెరవేర్చారని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు అమజాద్, శ్రీను, ఖాదర్, రహీమ్,జన్నీ, ఎస్కే మస్తాన్, లూర్దు, ధాదా, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బైక్ ఢీకొని యువకుడు మృతి

**అశ్వాపురం, ఆగస్టు 23, (విజయం న్యూస్):** అశ్వాపురం మండలంలోని మంచి కంటి నగర్ వద్ద మంగళవారం ట్రాక్టర్ బైక్ ఢీకొని ఎల్ ఎం టి లో సెక్యూరిటీ గా ర్డ్ గా పనిచేస్తున్న ధరావత్ సందీప్ ( 24) యువకుడు మృతి చెందాడు. మృతుడు మండలంలోని తురుమల గూడెం తండాకు చెందిన వ్యక్తి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






# అభివృద్ధికి చిరునామ కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

గతంలో కూడా వైరా నియోజకవర్గానికి పెద్ద ఎత్తున గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని, అదే ఒరవడి సీఎంఆర్ఎస్ చెక్కుల విషయంలో కూడా కొనసాగుతుందన్నారు. పార్టీలకతీతంగా ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామన్నారు. నేడు వైద్యపరంగా కూడా ఎంతో అభివృద్ధిని సాధించామన్నారు. రైతు బంధు, బీమా లాంటి రైతు పథకాలు పెట్టిన ఘనత కూడా ఒక్క కేసీఆర్ కే దక్కుతుందన్నారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ ఎంపీ నామ అన్నారు.








రైతు కుటుంబంలో పుట్టిన నామకు పేదల కష్టాలు తెలుసు కాబట్టే పేదల పక్షపాతిగా పనులు చేస్తున్నారని అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగే ఉండే మనస్తత్వం ఎంపీ నామది అన్నారు. సీఎం ఆశీస్సులుండడం వల్లనే ఎంపీ నామ జిల్లా సమగ్రామా భివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. సీఎంతో ఉన్న సాన్నిహిత్యం వల్ల పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ సాయాన్ని మంజూరు చేయించి, పేదలను ఆదుకుంటున్నారని అన్నారు.

నామ సిఫార్స్ చేస్తే ఇట్టే పనులు జరుగుతున్నాయని, ఇది జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. సీనియర్ పార్లమెంటేరియన్ ఎంపీ నామ లోక్ సభలో ఎన్నో సమస్యలను ప్రస్తావించారని అన్నారు. కేంద్రంపై పోరాడి, రాష్ట్రానికి నిధులు రావడంలో ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. అభివృద్ధి చెందుతున్న తెలంగాణాకు కేంద్రం అడుగడుగున అడ్డుపడుతూ ఆటంకాలు సృష్టిస్తుందని అన్నారు.

రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కూరకులు నాగభూషణం, రాష్ట్ర మార్కెట్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతగాని జయపాల్, జూలూరుపాడు జెడ్పిటిసి భూక్యా కళావతి, ఏన్కూరు జెడ్పిటిసి బాదావత్ బుజ్జి, కొణిజర్ల జెడ్పిటిసి పోట్ల కవిత, వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, కనకమేడల సత్యనారాయణ, వైరా ఎంపిపి వేల్పుల పావని, సింగరేణి ఎంపిపి మాలోత్ శకుంతల, దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, చింతలచెర్వు లక్ష్మీ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కొణిజర్ల పార్టీ అధ్యక్షులు యంతాప్రగడ చిరంజీవి, ఏన్కూరు మండల పార్టీ అధ్యక్షులు సురేష్ , సింగరేణి మండల పార్టీ అధ్యక్షులు తోటకూర రాంబాబు, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు చిత్తరు సింహాద్రి యాదవ్, ఉప్పనూతల నాగేశ్వరరావు, జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు, యల్లంకి సత్యనారాయణ, ఎంపిటిసి వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, అడ్డగోడ ఐలయ్య , కొణిజర్ల సొసైటీ ఛైర్మన్ చెరుకుమల్లి రవి, బత్తుల శ్రీనివాసరావు, పాసంగులపాటి శ్రీను, పోగుల శ్రీనివాసరావు, కొలిపాక వెంకటేశ్వర్లు, ఏలూరు శ్రీనివాసరావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, తాళ్లూరి హరీష్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణాలో మావోల ప్రజాకోర్టు

# కలకలం...

(మొదటి పేజీ తరువాయి)

కిడ్నాప్ చేసి ప్రజాకోర్టు నిర్వహించినట్లు సమాచారం. ప్రజల సమక్షంలో ప్రజాకోర్టు నిర్వహించగా, ప్రజల నుంచి వచ్చిన స్పందనతో మొదటి తప్పుగా భావించి క్షమాభిక్ష పెట్టి వదిలేసినట్లు



తెలుస్తోంది.. మరోసారి ఏ మాత్రం డౌట్ వచ్చిన వదిలేది లేదని హెచ్చరించినట్లు సమాచారం. ఈ ప్రజా కోర్టులో మవోయిస్టులు నేతలు అజాద్, అరుణ, మధు, రజిత తదితరులు హాజరైనట్లు తెలుస్తోంది. దీంతో తెలంగాణ పోలీసులు అప్రమత్తమైనట్లు సమాచారం. అక్కడ ఏం జరిగింది.. ఎవరేవరు వచ్చారు..? అనే వివరాలను రహస్యంగా పోలీసు ఇంటిలిజెన్సీ తెలుసుకుంటున్నట్లు సమాచారం. అలాగే ప్రత్యేక బలగాలు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది.. ఈ విషయం బయటకు వచ్చినప్పటికి ఎంతవరకు నిజమనేది తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ ప్రసాద్, నగర కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రెండు కలిసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ – కేడీ లు ఇద్దరు కలిసి రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు మరియు వంట గ్యాస్ విపరీతంగా పెంచుకుంటూ ప్రజలను నట్టేట ముంచుతున్నరాని అన్నారు. పెట్రోల్ & డిజిల్ ధరలను రోజు రోజుకు పెంచుకుంటు సామాన్యులు ప్రయాణం చేయలేని






పరిస్థితికి ఈ ప్రభుత్వాలు తీసుకురావడం చాలా సిగ్గుచేటని అన్నారు. మన దేశం మారో శ్రీలంక కాకముందే మనందరం సమయస్ఫూర్తితో మేల్కొని మోడీ – కేడీలా ప్రభుత్వాలను గద్దె దించలాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయల నాగేశ్వర రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రెండో డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, దిద్దుకూరు వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, ఖమ్మం జిల్లా కిసాన్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఎస్సీసెల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొందయ్య, నాయకులు వడ్డే నారాయణ రావు,వీరారెడ్డి, బచ్చలకూర నాగరాజు, బోయిన వేణు, జెర్రిపోతుల అంజని, నాగరాజు, రవి, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మరమ్మత్తులో చేయించండి ప్రభు...

## లబోదిబో అంటున్న వాహనదారులు

**అశ్వారావుపేట ఆగస్ట్ 23(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో ప్రధాన రహదారులన్నీ మరియు పట్టణంలోని రింగ్ రోడ్డు చుట్టూ, ఖమ్మం రోడ్‌లో ప్రధాన రహదారి గుంతల మయంగా మారి అనేక ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయని వెంటనే మరమ్మతులు నిర్వహించి ప్రమాదాల బారి నుండి కాపాడాలని వాహనదారులందరు కోరుకుంటున్నారు. ఆర్ అండ్ బి శాఖ వారు అప్పుడప్పుడు గుంతలను పూడ్చుతున్నప్పటికీ అవి నాణ్యతగా లేకపోవడంతో గుంతల్లో పూడ్చిన చిప్స్ బయటకు రావడం వలన మరన్ని ప్రమాదాలు జరుగుతున్నాయని వారు వాపోతున్నారు, రింగ్ రోడ్డు సెంటర్, ఖమ్మం రోడ్లో టీవీఎస్ షోరూం ఎదురుగా, ఇంకా అనేకచోట్ల కంకర తేలి గుంతలు దర్శనమిస్తున్నాయని, పగటిపూట కంటే, రాత్రి వేళలో వాహనదారులు, ఈ గుంతల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలియచేసారు, ఎంతకాలం వీటిని భరించాలని, వీటికి శాశ్వత పరిష్కారం లేదా అని సంబంధిత శాఖ అధికారులను వీరు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి రోడ్లు మరమ్మతు నాణ్యతతో చేయించాలని ప్రజలు కోరుతున్నారు.





# 30వ రోజుకు వీఆర్ఏల నిరవధిక సమ్మె

- మా సమస్యలు ప్రభుత్వానికి పట్టవా
- వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి చాంద్ మీరా

**చంద్రుగొండ ఆగష్టు 23(విజయం న్యూస్):** అమ్మ అయినా అడగందే అన్నం పెట్టదంటారు. అలాంటిది వీఆర్ఏలు అడగకపోయినా అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు పేఎస్కే అమలు చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 30 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్ మీరా మాట్లాడుతూ... తాము అడగకపోయినా ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏలందరికీ పేస్కేల్ తో పాటు ప్రమోషన్లు కూడా అమలు చేస్తానని హామీ ఇచ్చారని. ఆ హామీని నిలబెట్టుకోవాలని ఎన్నిసార్లు



ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్యం కావడంతో. గత 30 రోజులుగా శాంతి యుత మార్గంలో నిర్వదిక దీక్ష చేస్తున్నామని. అయినా కూడా ప్రభుత్వానికి కూసింత కూడా కనికరం జాలి లేకుండా పోయిందన్నారు. చాలిచాలని జీతాలతో వీఆర్ఏలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. కనీసం మా పిల్లలకు స్కూలుకు పంపించే పరిస్థితి కూడా లేదన్నారు. ఇక అనారోగ్య సమస్యలు ఏర్పడితే కనీసం వైద్యం చేయించుకునే పరిస్థితి కూడా లేదని. అంత దుర్బల పరిస్థితిల్లో వీఆర్ఏలు జీవనం సాగిస్తున్నారని. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎల్ పై కనికరం చూపించి ప్రభుత్వ అమలు చేస్తానన్న ఫేస్కేలు ప్రమోషన్లు వెంటనే అమలు చేయాలని కోరారు.

# గేదె మృతిపై దర్యాప్తు చేసిన ఏడి జగదీష్

**అశ్వాపురం, ఆగస్టు 23, (విజయం న్యూస్):** అశ్వాపురం మండల కేంద్రంలోని చింతల బజార్ కి చెందిన చింతల ఆదినారాయణ సూడి గేదె ఆదివారం మరణించింది. గేద విలువ సుమారు లక్ష 30 వేల రూపాయలు ఉంటుందని అంచనా. శనివారం ఉదయం 9.26 నిమిషాలకు ప్రాథమిక పశు వైద్య కేంద్రమునకు వెళ్లగా డాక్టర్, సిబ్బంది ఎవరూ లేరు, ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ నిర్లక్ష్యం వలన గేద మృతి చెందిందని జాయింట్ డైరెక్టర్‌కి ఫిర్యాదు చేయగా మంగళవారం ఏడి ని పంపించి దర్యాప్తు చేశారు.



# డబుల్ బెడ్ రూమ్ ఓ విఫలమైన పథకం...

## భవిష్యత్‌లో గుణపాఠం తప్పదు హెచ్చరిక: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొగళ్లపు

**అశ్వారావుపేట ఆగస్ట్ 23(విజయం న్యూస్):** డబుల్ బెడ్ రూమ్ పథకం ప్రవేశపెట్టి సుమారు 8 సంవత్సరాలు కావొస్తున్నా డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదవాడి కలగానే మిగిలి పోయిందని విమర్శించారు,అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొగళ్లపు చెన్నకేశవరావుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం అశ్వరావుపేట మండల కాంగ్రెస్పార్టీ అధ్వర్యంలో మంగళవారం నాడునందమూరి నగర్ కాలనీలో నిర్మించిన 20 డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు..అశ్వరావుపేట మండలంలో వేల మంది లబ్ధిదారులు ఉన్నప్పటికీ ఇంతవరకు ఇచ్చిన లబ్ధిదారులను వేళ్లపై లెక్క పెట్టవచ్చునన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం మంచిగా నడుస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక కేసీఆర్ 2016 లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం తెచ్చారని,కాని ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పంచాయతికి 20 ఇళ్ళు మాత్రమే కట్టించి కట్టిన ఇళ్లను కూడా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించకుండా అధికార పార్టీ కార్యకర్తలకు మరియు అనర్హులకు అందజేయడం జరిగిందని విమర్శించారు.కొన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కనీస మౌలిక సదుపాయాలు కూడా ఏర్పర్చలేదని విమర్శించారు.రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పతారని అన్నారు.

స్థానిక మహిళలు మాట్లాడుతూ మేము నెలలు తరబడి ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగామని మా ఆవేదనను గాని బాధను గాని పట్టించుకున్న అధికారులు లేరని వాపోయారు. లబ్ధిదారులను గుర్తించమని సంవత్సరం క్రితమే ప్రభుత్వం జీవో జారీ చేయడం



జరిగిందని స్థానిక ఎమ్మార్వో కి ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా గానీ కనీసం లబ్ధిదారులను వెరిఫికేషన్ చేయలేదని, మేమంతా కూలి నాలీ చేసుకొని జీవనం సాగిస్తున్నామని ఆ వచ్చిన డబ్బులతోనే ఇల్లు అద్దెకట్టుకొని పిల్లలను చదివించుకుంటున్నామని వారు కాంగ్రెస్ బృందానికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు వగ్గెల పూజ , అశ్వారావుపేట మండల ఎంపీటీసీ సత్యవరపు తిరుమల. వేముల భారతి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బూసి పాండు బండారు మహేష్. అశ్వారావుపేట పట్టణ అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజ్. చిన్నంశెట్టి రామకృష్ణ .మేక అమర్నాథ్ నరదల ములగిరి కృష్ణ. తలారి జేమ్స్. సర్వేశ్వరరావు, స్థానిక మహిళలు బండారు వెంకటలక్ష్మి ,గుమ్మడి కృష్ణవేణి, దాసరి మౌనిక ,మామిళ్ళ రమణ. సజ్జ సత్యవతి ,ఎస్కే నసీమా . గురింద చంద్రమ్మ. దాసరి మంగాదేవి .స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# బిఎస్ఎన్ఎల్‌కు పూర్వ వైభవం తీసుకురావాలి

- టిఏసీ సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, ఆగస్టు 23(విజయంన్యూస్):** బిఎస్ఎన్ఎల్ అందరి భాగస్వామ్యంతో అభివృద్ధి చేసుకుని, సంస్థకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీఆర్ఎస్ లోక్సభా పక్ష నేత , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, టెలికాం అడ్వయిజరీ కమిటీ చైర్మన్ అయిన నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జరిగిన టెలికాం అడ్వయిజరీ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో నామ పాల్గొని మాట్లాడారు. బిఎస్ఎన్ఎల్ లాభాల బాటలో నడిపించేందుకు అంతా సమైఖ్యంగా పని చేసి, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు . తమ తమ ప్రాంతాల్లో రెవిన్యూ పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు . ఉద్యోగులు , అడ్వయిజరీ కమిటీ సభ్యుల భాగస్వామ్యంతో సంస్థను మరింతగా బలోపేతం చేయాలన్నారు. సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో తనవంతు పాత్ర ప్రముఖంగా ఉంటుందన్నారు. సెల్ టవర్ల ఏర్పాటుకు కావాల్సిన స్థలాలు మంజూరు విషయంలో



జిల్లా కలెక్టర్లతో మాట్లాడి, సమస్యను పరిష్కరించడంతో పాటు నూతన సెల్ టవర్ల ఏర్పాటు ద్వారా సిగ్నల్ సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సెల్ టవర్లలో అవసరమైన చోట కొత్త బ్యాటరీలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. కంపెనీని లాభాల బాటలో నడిపించేందుకు సర్వీసులను విస్తృతం చేసుకోవాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా సంస్థను ముందుకు తీసుకుపోయేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. కనెక్షన్లను మరింతగా పెంచుకుని, పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. కవరేజ్ సరిగా లేని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని , ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ క్రమంలో కావాల్సిన సంపూర్ణ సహకారాన్ని అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నామ, భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ తో మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీలో 51 చోట్ల కొత్తగా సెల్ టవర్ల ఏర్పాటుకు సంబంధించి పెండింగ్లో ఉన్న సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎంపీ నామ కలెక్టర్కు ఫోన్ చేసి అడిగారు. సెల్ టవర్ల ఏర్పాటుకు సంబంధించి కావాల్సిన స్థలాలు ఏర్పాటు సమస్యను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్తో మాట్లాడగా, అందుకు కలెక్టర్ సమ్మతించారు. సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని కలెక్టర్ ఎంపీకి తెలపారు. అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామం సమీపంలోని



నందిపాడు వద్ద ఉన్న సెల్ టవర్కు కావాల్సిన బ్యాటరీని సత్వరమే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ తెలిపారు. ఇందుకు సంబంధించి కలెక్టర్ తో మాట్లాడి, సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ సమస్యలను ఎంపీ సమక్షంలో వెల్లడించారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు ఎంపీని కోరారు. సంస్థకు కేటాయించిన లక్షా 64 వేల కోట్ల నుంచి 4 జీ




స్పెక్ట్రమ్ ఆధునిక పరికరాల కొనుగోలు ద్వారా 4 జీ సర్వీసుల ఏర్పాటుకు కృషి చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు , ఉద్యోగులు ఎంపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వయిజరీ కమిటీ కన్వీనర్ , సెక్రటరీ అయిన సంస్థ నల్గొండ జనరల్ మేనేజర్ మహేందర్ రావత్, అడ్వయిజరీ కమిటీ నూతన సభ్యులు చిత్తరు సింహాద్రి యాదవ్, బిర్రం వెంకటేశ్వరరావు, గుగులోత్ కృష్ణ, మిరియాల ప్రసాద్, ఉప్పునూతల నాగేశ్వరరావు, మాలవత్ రాజు నాయక్, బిఎస్ఎన్ఎల్ యూనియన్స్, అసోసియేషన్స్ చైర్మన్, ఇంజినీర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గోవింద్ ( ఏజీఎం ), డీజీఎం నవీన్, ఏజీఎంలు, ఎస్ఓలు, జెటివోలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు .



## వీఆర్ఏలు వినూత్న రీతిలో నేడు నిరసన

### కెసిఆర్ ఇచ్చిన హామీనలు నెరవేర్చే వరకు ఆందోళన విరమించేది లేదు

**అశ్వారావుపేట ఆగస్ట్ 23(విజయం న్యూస్):** వీఆర్ఏలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చని కారణంగా నిరవదిక సమ్మె చేస్తున్న విషయం విధితమే నేడు ఆ నిరవదిక సమ్మె లో భాగంగా మంగళ వారం నాడు శిభిరంలో వంటి కాలు మీద నిలబడి నిరసన తెలియ చేసారు.మా మొర ఆలకించమని,ఇచ్చిన మాటను నిలబెట్టు కోమని వారు ముఖ్యమంత్రిని అర్దించారు. వీఆర్ఏలకు పే స్కేల్ జీవోను వెంటనే అమలు చేయాలని అర్హులైన వారికి ప్రమోషన్ కల్పించాలిని 55 సంవత్సరాల పైబడిన వారి స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు దాసరి శ్రీనివాసరావు, ఊకే రమేష్, చిలకారావు, సత్యనారాయణ, జక్కుల ఏసు, బానోతు నాగరాణి, జొన్నలగడ్డ నాగేష్, వెంకటేశ్వర్లు, రాము, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నిషేధిత గుట్కాపొగాకు

## విక్రయిస్తే కఠిన చర్యలు

### - ఎస్ఐ గొల్లపల్లి విజయలక్ష్మి

**చంద్రుగొండ, ఆగష్టు 23(విజయం న్యూస్):** ప్రభుత్వం నిషేధించిన గుట్కా తంబాకు వంటి ఉత్పత్తులను ఎవరు విక్రయించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ గొల్లపల్లి విజయలక్ష్మి అన్నారు.




మంగళవారం చంద్రుగొండ బస్టాండ్ సెంటర్ లోని ఓ పాన్ షాప్ లో నిల్వ ఉన్న సుమారు రూ 50 వేలు విలువచేసే నిషేధిత గుట్కాలను ఆమె పట్టుకోని సీజ్ చేశారు అనంతరం షాప్ యజమాని పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నిషేధిత గుట్కా, తంబాకు వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు వ్యాప్తి చెంది ఎంతోమంది మృతి చెందారని. అలాగే ఎన్నో కుటుంబాలు పెద్దదిక్కుని కోల్పోయాయి. అలాంటి గుట్కాలను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిందని వీటిని ఎవరు విక్రయించిన రవాణా చేసిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామ్ లాల్, శివ శంకర్, హెూమ్ గార్డ్ లాజర్, పాల్గొన్నారు.

## ఉచిత పశు దాన పంపిణీ చేసిన ఏడి జగదీష్

**అశ్వాపురం, ఆగష్టు 23, (విజయం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక



పశు వైద్య కేంద్రం వద్ద మంగళవారం గోదావరి వరద ముంపు ప్రాంతాలైన ఆనందపురం, చింతిరియాల గ్రామపంచాయతీ రైతుల కు ఉచితంగా పశు దాన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడి జగదీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ అన్నమల సరస్వతి, వి ఎల్ ఓ విజయలక్ష్మి వెటర్నరీ అసిస్టెంట్ అనిత, ఆఫీస్ సబార్డినేట్ సత్యనారాయణ, సర్పంచ్ పాయం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుండలో నీళ్లు తాగితే కొట్టి చంపేస్తారా!!

### నువ్వు మనిషివా! టీచర్ వా! - ఖబర్దార్ మనువాదా టీచర్ లారా

**కల్లూరు ఆగస్టు23(విజయం న్యూస్):** రాజస్థాన్‌లోని జలోర్ జిల్లా సురాణగ్రామంలో ఉన్న సరస్వతి విద్యామందిర్ అనే ప్రైవేట్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న 9 ఏళ్ల ఇందర్ మెగ్వాల్ అనే బాలుడు




దాహం వేసి అక్కడే ఉన్న కుండలో మంచినీళ్లు తాగాడని దళిత కులానికి చెందిన బాలుడు ఆ కుండని ముట్టుకున్నారని కోపంతో రగిలిపోయి కులం పేరుతో దూషిస్తూ చైల్ సింగ్ అనే టీచర్ చితకబాదటం వలన 24 రోజులు చావుతో పోరాడి మరణించిన ఆ బాలుడు చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం మండల అధ్యక్షులు నల్లగట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ!బాలు డు కుటుంబానికి 5 కోట్ల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, నరేంద్రమోడీని డిమాండ్ చేశారు.దేశవ్యా ప్తంగా దళిత గిరిజనులపై దాడులు పెరిగా యని,రాబోయేరోజుల్లో నరేంద్రమోడీ పై,బిజె పి ప్రభుత్వంతో దేశవ్యాప్తంగా ఉన్న దళిత గిరిజనులు రాజకీయ యుద్ధం ప్రకటిస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లెపోగు కృష్ణ,మండల అధ్యక్షులు నల్లగట్ల కోటేశ్వర రావు,గొల్లమందల రాఘవులు,మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి,ఎంపీటీసీ కొండూ రు కిరణ్ కుమార్,వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,యంగల పెంటయ్య,నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు,రావూరి సీతారాము లు,బొల్లిపోగు రామకృష్ణ, బొక్క వెంకటేశ్వర్లు, కంచపోగు సురేష్ ,యంగల రాము తదితరు లు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లతో జర భద్రం: ఎస్.ఐ.చల్లా అరుణ

- సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోండి
- ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై చల్లా అరుణ

**అశ్వారావుపేట ఆగస్ట్ 23( విజయం న్యూస్):** ఈ మద్య జరుగుతున్న సైబర్ నేరాలను నియంత్రించ లేకపోతున్నామని, దానికి కారణం అవగాహన లోపమని అన్నారు ఎస్సై చల్లా అరుణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణ నందు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగించారు. సైబర్ నేరాలు పొంచి ఉన్నాయి తస్మాత్ జాగ్రత్త అంటూ స్థానిక ప్రజలను హెచ్చరించారు. పాత పద్ధతుల్లో తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేసిన దొంగలను పట్టుకోవడం తేలికైన పనేనని కాని సైబర్ నేరస్థులను పట్టుకోవటం కష్టం అయిన పని అని,వాళ్లను పట్టుకోవాలంటే సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అవగాహన పెంచుకొంటే వీటిని నివారించవచ్చని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చల్లా అరుణ సూచించారు. బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నాము ఓటిపి చెప్పాలని, లేనిచో మీ ఎకౌంటు నిలిపివేయబడుతుందని మాయ మాటలతో డబ్బులు కాజేస్తున్నారని, ఫోన్ కి కొన్ని యు ఆర్ ఎల్ లింకులు పంపించి ఓపెన్ చేయమని కాల్ చేసి ఎకౌంట్లు ఖాళీ చేస్తున్నారని, కొన్ని అశ్లీల వీడియో కాల్స్ ద్వారా, లోను యాప్స్ ద్వారా, ఆన్లైన్ ఉద్యోగాల పేరిట, ప్రజల వద్ద నుండి విచ్చలవిడిగా డబ్బులు గుంజుతున్నారని వీటి ఎడల అప్రమత్తంగా లేకపోతే భారీగా నష్టపోవడం ఖాయమని




తెలియజేశారు. లోని యాప్ ద్వారా ఐదు నిమిషాల్లో లోన్ ఇస్తామని ఈ మధ్యకాలంలో మెసేజ్లు విపరీతంగా వస్తున్నాయని వీటిని నమ్మవద్దని, ఇంకా అనేక రూపాలలో మీ బ్యాంకు అకౌంట్ నుంచి డబ్బులు గుంజేందుకు నిత్యం ప్రయత్నాలు జరుగుతూనే ఉంటాయని, వీటిని మీరు గ్రహించి, అనుమానం కలిగినప్పుడు 1930 నెంబర్ కు కాల్ చేయాలని ఈ నెంబర్ కేవలం సైబర్ నేరాలను అరికట్టడానికి ఏర్పాటు చేయబడిందని, ఈ నెంబర్కు ఫోన్ చేయగానే మీ బ్యాంకు ఖాతాలో ఉన్న సొమ్ము బదిలీ కాకుండా ఆపి వేయబడుతుందని, ఏమాత్రం అనుమానం కలిగిన వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### దళిత విద్యార్థి మృతికి కారకులైన

# ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు
- కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

**చంద్రుగొండ ఆగష్టు 23(విజయం న్యూస్):** దళిత విద్యార్థి మృతికి కారకుడైన ఉపాధ్యాయుని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం రాజస్థాన్ రాష్ట్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదువుతున్న దళిత విద్యార్థి ఇంద్ర కుమార్ మేఘ్వాల్ ను కులతత్వంతో హత్య చేయడాన్ని నిరసిస్తూ. చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందు మండల వ్యాప్తంగా విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్, బీఎస్పీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కులాలకు చెందిన వర్గాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాపలమడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... రాజస్థాన్ రాష్ట్రంలోని జోలర్ జిల్లాలోని సూరానా గ్రామంలోని సరస్వతీ శిశు మందిర్ స్కూల్లో మూడవ తరగతి చదువుతున్న 9 సంవత్సరాల దళిత బాలుడు ఇంద్ర కుమార్ మేఘ్వాల్, అందరి విద్యార్థులు తాగే మంచినీళ్ల కుండలోని నీళు త్రాగడంతో ఆ స్కూల్ టీచర్ చైల్ సింగ్ అమానుషంగా అత్యంత కిరాతంగా కొట్టి దారుణంగా హింసించడం జరిగిందన్నారు. ఆ బాలుడు హాస్పిటల్లో చికిత్స పొందుతూ 24 రోజులపాటు మృత్యువుతో పోరాడి ఆగస్టు 14వ తేదీన మరణించడం జరిగిందన్నారు. ఈ ఘటన దేశంలో ఉన్న ప్రతి ఒక్క మనిషి హృదయాన్ని తీవ్రంగా కలిసి వేసిందన్నారు. ఈ దేశంలో కుల వ్యవస్థ అంటరానితనం ఇప్పటికీ దళిత ప్రజలను ఎంతో హింస పెడుతున్నదో అర్థం చేసుకోవాలన్నారు. 75 ఏళ్ల స్వాతంత్రం వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఈ దేశంలో అంటరానితనం రాజ్యమేలటం సిగ్గుచేటన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం




కాకుండా. బాలుడు మృతికి కారకుడైన ఉపాధ్యాయుడిని కఠినాతి కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు ఇనుముల పిచ్చయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రెడ్డిపోగు సురేష్, కుల నిర్మూలన సంఘం నాయకులు శేషగిరి, కుంచపు కాశి, ఏ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అండగా ఉంటాం.. ధైర్యంగా ఉండండి

- తమ్మినేని క్రిష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ నామ , ఎమ్మెల్సీ మధుసూదన్
- ధైర్యంగా ఉండాలని తమ్మినేని కుటుంబ సభ్యులకు ఎంపీ నామ భరోసా.

**ఖమ్మంరూరల్/ఖమ్మంప్రతినిధి, ఆగస్టు23(విజయంన్యూస్):** ఖమ్మం రూరల్ మండలం, తెల్దారుపల్లి గ్రామానికి చెందిన టీ.ఆర్.ఎస్ నాయకులు తమ్మినేని క్రిష్ణయ్య మృతి పట్ల టీ.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు మంగళవారం నాడు క్రిష్ణయ్య గారి నివాసానికి వెళ్లిన ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, తెరాస ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అక్కడ ఏర్పాటు చేసిన క్రిష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, ఎంపీపీ ఉమ, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి



శేఖర్, బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, జొన్నలగడ్డ రవి, చిత్తారు సింహాద్రి యాదవ్, బండి జగదీష్, వెన్నపూసల సీతారాములు, మద్ది వీరారెడ్డి, మంకెన నాగేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, కొప్పుల ఆంజనేయులు, నారపాటి రమేష్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమారుని అరెస్టుకు
# నిరసన తెలిపిన బీజేపీ నాయకులు

**బూర్గంపహాడ్, ఆగష్టు 23(విజయం న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమారుని అక్రమ అరెస్టు చేసినందుకు నిరసనగా మంగళవారం బీజేపీ మండల శాఖ మండల అధ్యక్షుడు చుక్కపల్లి బాలాజీ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం సారపాక సెంటర్లో నిరసన కార్యక్రమంలో భాగంగా జేబుకు నల్ల రిబ్బేన పెట్టి నిరసన వ్యక్తం చేస్తుండగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమం లో అడ్డుకున్న పోలీస్ డిపార్ట్మెంట్ వారు తెలంగాణ ప్రభుత్వంలో నిరసన చేసుకునే హక్కు కూడా లేనందుకు బాధాకరం మరి గతంలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం అనేక నిరసన కార్యక్రమాలు చేసినప్పుడు డిపార్ట్ మెంట్ వారు మాట్లాడని పరిస్థితి కేవలం బీజేపీ పై కక్ష సాదింపు లో భాగమే మరి త్వరలోనే టి ఆర్ ఎస్ ప్రభుత్వం ని గద్దె దించితారు అని తెలియ జేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు వెంకటరెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



భూక్య సీతారాం నాయక్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసు గాని శ్రీనివాస్ గౌడ్ కిసాన్ మోర్చా జిల్లా కార్య వర్గ సభ్యుడు భూక్య వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ ఎం ఎం వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి బీరక శ్రీను, బీసీ మోర్చా మండల అధ్యక్షులు వెలిశెట్టి రామారావు,యువ మోర్చా మండల అధ్యక్షుడు వినోద్ నాయక్, దాసరి చినబాబు,ఇట్టి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అసలైన స్వాతంత్రం ఎవరికి సిద్ధించింది : ఏపూరి

- 75 సంవత్సరాల స్వాతంత్రంలో మారని దళిత బ్రతుకులు.
- జీవించే హక్కును హరిస్తారా.
- ప్రధాని మౌనం దేనికి సంకేతం.
- కులం మాటునా పసిపిల్లల జీవితాలను బలి చేస్తారా.

**తల్లాడ ఆగస్టు 23 (విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇదేనా నవతర నిర్మాణం మా సమాధులపై మీ రాజ భోగాల..? ప్రధాని మౌనం పీడత వర్గాల బలిదానాల.అని ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వ రావు ప్రశ్నించారు. ఇంద్ర కుమార్ మెగ్వాల్ హత్యను నిరసిస్తూ మంగళవారం తల్లాడలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ నిర్వహించారు. ప్రధాన రహదారిలో 400 మంది స్టూడెంట్స్ తో ర్యాలీ తీసి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపూరి మాట్లాడుతూ సాంఘిక దురహంకారంతో జరిగిన పసిబిడ్డ హత్యపై ప్రధానమంత్రి ఇంతవరకు స్పందించకపోవడం ఎవరి ప్రయోజ నాలు కాపాడటం కోసమో కేంద్రం బహిరంగం పరచాలని ఏపూరి డిమాండ్ చేశారు. ఇంద్ర కుమార్ హత్య చేయబడితే 75 సంవత్సరాల స్వతంత్రంలో పేద బడుగు వర్గాల అక్కచెల్లెళ్లు మానప్రాణాలను బలి తీసుకున్న బలిసినపశువులను ఎందుకు శిక్షించలేదని ప్రశ్నించారు. కుల వ్యవస్థ ఆధారంగా ఈ దేశంలో కొనసాగుతున్న సాంఘిక అసమాన తలను రూపుమాపడానికి, కుల మతాలకు వ్యతిరేకంగా కుల నిర్మాణం,




కులం లేని సమాజం కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ చేస్తున్న నిరసనకు సిపిఎం, ఎమ్మెల్, కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్ బీసీ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

బంద్ కు జిల్లా వ్యాప్తంగా సహకరించిన ప్రభుత్వ, ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యానికి ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయ కులు ఇసినేపల్లి అశోక్, కోట బలరాం, డివిఆర్, కొండ ముదిరాజ్, అద్దంకి వెంకటేశ్వర్లు, కిన్నెర శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అమలుకు నోచుకోని జీవో నెంబర్ 22...

**షెడ్యూల్డ్ ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు జీ.వో నెం.22 అమలుకై ఛలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.**

**సింగరేణి కాంటాక్ట్ కార్మికుల జేఏసీ పిలుపు - ప్రభుత్వ విప్ స్పందిస్తారని ఆకాంక్ష.**

**మణుగూరు ఆగస్టు 23 (విజయం న్యూస్):** షెడ్యూల్ ఏరియాలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపు ఇతర సంక్షేమ పథకాల అమలుకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం




విడుదల చేసిన జీ ఓ నెంబర్ 22 సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు "చలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం" కార్యక్రమంలో పెద్ద ఎత్తున అన్ని విభాగాల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ప్రైవేటు సెక్యూ రిటీ గార్డ్లు ఓబి వర్కర్లు పాల్గొనాలని ఏరియా సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కాంటాక్ట్ కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఏరియాలోని సివిల్ 3, కూనవరం పారిశుద్ధ్య కార్మికుల అడ్డా, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల అడ్డా తదితర విభాగాలలో జేఏసీ నాయకులు గ్రూపు సమావేశాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణలోని షెడ్యూల్డ్ ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనములకు సంబంధించి 2021 జూన్ 30న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసిందనీ. జీ వో విడుదల చేసిన. జీవో నెం. 22 సింగరేణిలో అమలు చేయక పోవడం వల్ల సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పెరిగిన వేతనాలు పొందలేకపోతున్నారనీ. దీంతో వీరు తీవ్రంగా నష్టపోతున్నారనీ, గొర్రె తోక బెత్తెడు అన్నట్లుగా వీళ్ళ బ్రతుకులు ఉన్నాయని వారు వాపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ కూడా అయిన రేగ కాంతారావు స్పందిస్తే సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఓబి వర్కర్లకు కూడా న్యాయం జరుగుతుందని .వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, గద్దల శ్రీనివాస్, వెలకపల్లి జాన్, మంగీలాల్ ,రామ్ అవతార్, నన్నే భాష, బత్తుల లక్ష్మణ్, సుందర్, రాంబాబు, అమ్ములమ్మ, సరోజినీ, సూరమ్మ, అనసూర్య ,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ అక్రమ అరెస్టును ఖండించిన బిజెపి మండల అధ్యక్షుడు బోగి కృష్ణ

**చంద్రుగొండ ఆగష్టు 23(విజయం న్యూస్):** ఈ రోజు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర చేస్తుంటే తెరాస ప్రభుత్వం భయపడి పోలీసులతో అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని చంద్రుగొండ మండలం బిజెపి అధ్యక్షులు బోగి కృష్ణ తీవ్రముగా ఖండిచారు. ఈ సందర్భముగాఅయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా పలు పత్రికలు, మీడియా చానెల్స్ లో ఈ రాష్ట్ర సీఎం కుమార్తె ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం లో ఉన్నట్టు వార్తా కథనాలు వచ్చాయి. దానితో తెరాస పార్టీకి ఎక్కడ ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందో అని భయపడి తమ కుమార్తె మీద వచ్చిన ఆరోపణలు పక్క దారి పట్టించడానికి ఈ రోజు బండి సంజయ్ ఇతర బిజెపి నాయ కులు కార్యకర్తలు ను అరెస్ట్ చేశారు అని అన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర తో బీజేపీకి



ప్రజలలో మంచి ఆదరణ వస్తుండడం, ఇటీవల మునుగోడు బహిరంగ సభ సక్సెస్ కావడం తో తెరాస ప్రభుత్వము కు భయం పట్టుకుంది . అందుకే ఎక్కడ తమ పార్టీ కి చెందిన ఎమ్మెల్యే లు ప్రజాప్రతనిధులు బిజెపి లోకి వెళ్లుతారో అని భయపడి బీజేపీ నాయ కులను అరెస్టులు చేసి భయపెట్టాలని చూస్తోంది అని అన్నారు. అక్రమ అరెస్టులు కేసులు బిజెపి కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయ లేవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతి రావు, మండల ఉపాధ్యక్షులు గుగులోత్ రాజేష్ , బిజెపి కార్యకర్త మరకాల నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఎంపీ నామా నాగేశ్వరరావుకు వినతిపత్రం

**చంద్రుగొండ, ఆగస్టు 23(విజయం న్యూస్):** ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పార్లమెంట్ పక్ష నేత ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మంలోని నామా క్యాంప్ కార్యాలయంలో చంద్రుగొండ మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడు కొండలు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, లు కలిసి మండలంలోని పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ పల్లెల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని వెంటనే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. మండలంలోని సీతాయిగూడెం వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణం కోసం నిధులు వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు.



## అడవుల సంరక్షణ అందరి బాధ్యత

### - అటవీ శాఖ రేంజర్ శ్రీనివాసరావు

**చంద్రుగొండ ఆగస్టు 23(విజయం న్యూస్):** భవిష్యత్తు తరాల కోసం అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అటవీశాఖ రేంజ్ అధికారి చలమల శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం మద్దుకూరు బీట్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ప్లాంటేషన్ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నెల 29న పోడుదారుల ఆందోళనలతో ఆగిపోయిన ప్లాంటేషన్ పనులను ఈరోజు పూర్తి చేయడం జరిగిందని 20 ఎకరాల గాను ఐదు ఎకరాల్లో



పనులు పూర్తి అయ్యాయన్నారు. అడవులను ఎవరికి వారు సంరక్షించాలన్నారు. అడవుల్లో చెట్లను నరకడం పోడు పేరుతో ధ్వంసం చేయడం సరికాదన్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు సైతం అడవుల సంరక్షణ పై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి రామారావు, పోలీస్, ఫారెస్ట్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక అయిన న్యాయవాది ఉబ్బన రామకృష్ణ

**కల్లూరు, ఆగస్టు23 (విజయం న్యూస్):** ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ అంతర్జాతీయ సదస్సుకు ఖమ్మం జిల్లావాసి కల్లూరు పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన ప్రముఖ న్యాయ వాది ఉబ్బన రామకృష్ణ ఎంపికయ్యారు. సెప్టెంబర్ 22న సింగపూర్ లో జరగనున్న ఈ సదస్సులో పాల్గొననున్నారు. మంగళవారం ఎస్బీఐ



లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు ఖమ్మం బ్రాంచ్ లో నిర్వహించిన కార్యక్రమంలో డి.ఆర్.ఏం.సాయిబాబా,డిఎస్ఎం చిరంజీవి, టీఎం సాంబయ్య రామకృష్ణ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.





## కనుల పండగల స్వామివారి శాంతి కళ్యాణం

### . 108 కళాశాలతో స్వామివారి అభిషేకం

### మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే రాములు నాయక్

**వైరా ఆగస్టు 23 (విజయం న్యూస్):** వైరా మండలం పులిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి పూజా కార్యక్రమాలలో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి సుదర్శన ఆవనం అష్టోత్తర శత కలశాభిషేకం స్వామివారి శాంతి కళ్యాణం ఎండోమెంట్ అధికారులు ఘనంగా నిర్వహించారు నేడు చివరి రోజైనా 108 కళాశాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు స్వామివారి శాంతి కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాముల నాయక్ మాట్లాడుతూ స్వామివారి మూడు రోజులు పూజా కార్యక్రమాలు ఎండోమెంట్ అధికారులు ఘనంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు స్వామివారిని రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు మహానదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ మహా అన్నదాన కార్యక్రమానికి సుమారు మూడు నుంచి ఐదువేల మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ వైరా మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్ ఎంపీడీవో వెంకటపతి రాజు జడ్పిటిసి నెంబర్ కనకదుర్గ సర్పంచ్ పసుపులేటి వినోద వైరా ఎస్సై వీరప్రసాద్ దేవాదాయ శాఖ అధికారులు వేణుగోపాల్ నరసింహులు పివి రమణ ప్రసాద్ ఏఈఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### కరెంట్ షాక్‌తో మృతి చెందిన కుటుంబానికి

## పరిహారం అందించిన ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ ఆగస్టు 23 విజయం న్యూస్:** తల్లాడ మండలం, బిల్లుపాడు గ్రామానికి చెందిన తల్లి నష్మిన్, కుమారుడు సైదా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



సంబంధిత విద్యుత్ శాఖతో మాట్లాడగా మంజూరైన ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున పది లక్షల రూపాయల చెక్కులను మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బిల్లుపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఒకే కుటుంబంలో తల్లి, కుమారుడు మరణించడం బాధాకరమైన విషయం అని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారికి టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో ఒక్కకరికి రొండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులను మంజూరు చేయించి నాలుగు లక్షల రూపాయల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు కొన్ని నెలల క్రితం వారి ఇంటికి వెళ్లి అందజేశారు, అదేవిధంగా స్వతహాగా కొంత ఆర్థిక సహాయం అందించడం, గ్రామ నాయకులు కూడా వారి కుటుంబాన్ని ఆదుకున్నారని తెలిపారు. అదేవిధంగా సంబంధిత విద్యుత్ శాఖతో మాట్లాడి ప్రమాదానికి నష్టపరిహారానికి చెల్లించాలని కోరగా మృతులకు మంజూరైన ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చెక్కులని మృతుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు.

అదేవిధంగా ఈనెల 24వ తారీఖు నుండి 29వ తారీకు వరకు మొదట విడతగా ప్రభుత్వ పథకాలను నేరుగా వారి వద్దకే వెళ్లి పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతోపాటు, నూతనంగా మంజూరు అయిన 57 ఏళ్ల వృద్ధాప్య మరియు వితంతు పెన్షన్లదారులకు పెన్షన్ కార్డులను అందజేయడం జరుగుతుందని కార్యక్రమంలో భాగంగా తల్లాడ మండలంలో ఈ నెల 27వ తారీఖు నాడు గ్రామాల్లో గ్రామ పంచాయతీలో సభ ఏర్పాటు చేసి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరి రావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు, టి. ఆర్. యస్ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకటలల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్ర రాజు, సర్పంచుల సంగం మండల అధ్యక్షులు శీలం కోటారెడ్డి,టి. ఆర్. యస్ పట్టణ రైతు స. సమితి అధ్యక్షుడు గుండ్ల. నాగయ్య,టి.ఆర్.యస్ పట్టణ అధ్యక్షుడు జి. వి. ఆర్, వార్డు మెంబెర్ తేల్లూరి రఘు, మాజీ ఎంపీపీ కంపెల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా యువమోర్చా వైరా టౌన్ ఆధ్వర్యంలో

## టిఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**వైరా ఆగస్టు 23 (విజయం న్యూస్):** ఢిల్లీలోని లిక్కర్ స్కామ్లో దోషి అయిన ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని బీజేవైయం అద్వర్యంలో నిరసనలు చేస్తే అక్రమంగా బీజేవైయం కార్యకర్తల మీద కేసులు పెట్టిన ఈ టీ ఆర్ యెస్ ప్రభుత్వాన్ని నిరసిస్తూ అలాగే దీనికి నిరసనగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ గారు పాదయాత్రలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేయబోతున్నారని ముందస్తుగా అక్రమ అరెస్టు చేశారు దీని నిరసిస్తూ ఈరోజు బీజేవైయం ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆనంతు ఉపేందర్ మరియు బీజేవైఎం ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కట్రవత్ మోహన్ నాయక్ గారి పిలుపు మేరకు వైరా పట్టణంలో టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైయం వైరా పట్టణ అధ్యక్షులు పిల్లి వెంకటసతీష్ బీజేవైయం ఉపాదక్షులు కూరగాయల దిలీప్ యువమోర్చా కార్యదర్శి రాయల ప్రతాప్,బీజేపీ వైరా పట్టణ ప్రదానకార్యదర్శి పాపగంటి నరేష్,గిరిజనమోర్చా అధ్యక్షులు వాంకుడొతు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## మాజీని మరువని రాజుపేట యూత్...

**మణుగూరు రూరల్ ఆగస్టు 23 (విజయంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక నియోజకవర్గంలో గల మణుగూరు మండలంలోని పికే1 సెటర్ రాజు పేట యూత్ పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని. మర్యాద పూర్వకంగా కలిసిన తమ్మిశెట్టి సాంబ, మట్టపల్లి సతీష్, ఉప్పడి అనిత, మడకం శ్రీను, రాజపేట యూత్ అకినపల్లి సతీష్, మెట్ల సాగర్. ఈర్ల ఈశ్వర్. సాధు నవీన్ కుమార్. గుండెల లవను, అలకుంట సంతోష్, తాటి ప్రసత్, కొరివి సందీప్, తమ్మిశెట్టి సందీప్, దేవరపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

### వీరంరాజుకు నివాళులర్పించిన

## అడిషనల్ కలెక్టర్ సతీమణి

**తల్లాడ ఆగస్టు 23 విజయం న్యూస్:** తల్లాడ పట్టణానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు సరికొండ వీరంరాజు ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ కలెక్టర్ సతీమణి సాయి వెంకటలక్ష్మి మంగళవారం తల్లాడలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సరికొండ అప్పలరాజు పరామర్శించి వివ రాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. వీరారాజు సతీమణి సరి కొండ రమణమ్మ, మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.



### పువ్వాడ నయన్ రాజ్ అపర్ణ దంపతులను ఆశీర్వదించిన

## వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్

**వైరా ఆగస్టు 23 (విజయం న్యూస్):** ఈరోజు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కుమారుని వివాహ రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గానికి సంబంధించి ఐదు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



### కొర్రపాటి ప్రభాకర్ వర్ధంతి సందర్భంగా

## అన్నదానం చేసిన కుటుంబ సభ్యులు

**సత్తుపల్లి ఆగస్టు23 (విజయం న్యూస్):** ప్రముఖ దివంగత ఉపాధ్యాయులు, ఆదర్శవా ది,మానవతావాది,కొర్రపాటి ప్రభాకర్ రెండో వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులలో ఒకరైన కొర్రపాటి ప్రకాష్ తన తమ్ముడు జ్ఞాపకార్ధంగా అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి రాలేక పోయినా వృద్ధులు, వికలాంగులను, అనాధలను గుర్తించి అన్నాన్ని ప్యాకెట్ల రూపంలో వారికి అందించి ప్రభాకర్‌కి ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.







# ఆర్టీ(ఛీ) బస్టాండ్..

(మొదటి పేజీ తరువాయి)

26 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, సత్తుపల్లి, డిపోలకు చెందిన బస్సు తో పాటు ఆంధ్ర, ఒరిస్సా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలకు చెందిన బస్సులు నిత్యం ఈ జాతీయ రహదారిపై ప్రతిరోజు సుమారు 200 పైగా సర్వీసులను నడుస్తుంటాయి. ఉదయం,మధ్యాహ్నా, సాయంత్ర సమయంలో కొన్ని బస్సులు హెూటల్లో భోజనం చేసేందుకు అగుతుంటాయి. ఆ సమయంలో బస్సులోని ప్రయాణికులు ముఖ్యంగా మహిళా ప్రయాణికులు మూత్రశాల లకు కు వెళ్లేందుకు సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా బస్టాండ్ ఆవరణలో పాన్ షాపులు, సెలూన్ షాపులు, మెకానిక్ షాప్ లు, చికెన్ షాప్ లు ఇలాంటివి ఏర్పాటు చేశారు. వీటి ద్వారా నెలవారీ ఆర్టీసి సిబ్బంది ఒక్కొక్క షాప్ నుండి నెల నెల అద్దె వసూలు చేస్తున్నారు. ఆదాయం ఉన్న కనీస సౌకర్యాలు కల్పించక పోవడం వల్ల ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.



**ప్రయాణికుల సౌకర్యంపై శ్రద్ధ వహించడంలేదు..**

ఆర్టీసీ అధికారులు ఆదాయంపై చూపిస్తున్న శ్రద్ధ సౌకర్యాలు చూపించడం లేదు. దాదాపు 26 ఏళ్ళ క్రితం నిర్మించిన ప్రయాణం ఎంతవరకు ఉపయోగం తీసుకురా లేదంటే ఆర్టీసీ అధికారులు శ్రద్ధ ఎంత ఉందో ఊహించుకోవచ్చు. ప్రయాణ ప్రాంగణం ఏర్పాటు, త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఇలాంటి వాటికి ఎక్స్ ప్రెస్ బస్సులో ప్రయాణికుల నుంచి ఒక్క శాతం అదనంగా వసూలు చేస్తారు. ఈ మొత్తాన్ని ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకు గాను వెచ్చించాల్సి ఉంటుంది. కానీ ఏళ్లు గడుస్తున్న ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రయాణ ప్రాంగణం ఉపయోగంలోకి తీసుకొచ్చి ప్రయాణికుల కనీస సౌకర్యాలు కల్పించాలి.

**అసాంఘిక కార్యక్రమాలకు బస్టాండు అడ్డాగా మారిన బస్టాండ్ ..**

రాత్రి సమయంలో బస్టాండ్ లో కరెంట్ సౌకర్యం లేకపోవడం తో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. పలువురు యువకులు బస్ స్టాండ్ ను అడ్డాగా చేసుకుని మందు, సిగరెట్,గంజాయి తాగుతున్నట్లు సమాచారం. సమాచారం ఉన్నప్పుడే పోలీసులు పెట్రోలింగ్ చేయడం పరిపాటిగా మారింది..

**మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడండి..**

మారుమూల గ్రామాలలో సైతం ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సర్కారు నిధులు ఖర్చు చేస్తుంది. కానీ ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఆయా సందర్భాల్లో మండల కేంద్రంలో బస్టాండ్ లో ప్రజలు కనీస వసతులు లేక నరకయాతన పడుతున్నారు. బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని మహిళా ప్రజలు కోరుతున్నారు.

**బస్టాండ్ ప్రాంగణంలో కంట్రోలర్‌న్ని ఏర్పాటు చేయాలి...**

రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయ్‌ని ఏర్పాటు చేయడం వల్ల బస్సులు బస్టాండ్ ప్రాంగణంలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సులో ఎక్కేందుకు ఎక్కడ నిలబడాలో అర్థం కాక బస్సు వచ్చే సమయంలో ఉరుకులు పరుగులు తీయాల్సి వస్తోంది. వృద్ధులు,వికలాంగులు, చిన్న పిల్లలు బస్సులు ఎక్కడికక్కడే ఆగిపోవాల్సి వస్తుంది, కొన్ని సమయాల్లో కిందపడడం కూడా జరుగుతుంది.

# కనులపండుగగా 'పువ్వాడ' వారి వివాహ రిసెప్షన్

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు.

కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత సర్వమత ప్రార్థనలతో ప్రారంభించారు. తాతయ్య, నాయనమ్మ పువ్వాడ నాగేశ్వర రావు, విజయలక్ష్మి దంపతుల ఆశీర్వాదంతో జరిగిన వేడుకలో నూతన దంపతులు డాక్టర్ పువ్వాడ నయన్ రాజ్, అపర్ణ లను హాజరైన అతిరథమహారథులు మనసారా ఆశీర్వదించి, తమ దీవెనలు అందించారు. వేడుకకు హాజరైన అతిథులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా భోజన ప్రాంగణంలో టీమ్స్ ను నియమించి భోజనం వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించడానికి ప్రజలు భారీ ఎత్తున హాజరు కావడంతో అందుకు తగ్గ ఎర్పాటు నేపథ్యంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు నిర్వాహకులు వేడుక ప్రధాన మండపం వివిధ రకాల పూలతో అలకరించడంతో వేదిక ప్రాంగణం అబ్బురపడే విధంగా



ఉంది. పూల పరిమళాలు ప్రత్యేక ఆకరణలతో రిసెప్షన్ వేదికను సిద్ధం చేయడంతో పూలతోటను తలపించాయి. ఈ నెల 20న హైదరాబాద్లోని శంషాబాద్ విమానాశ్రయం వద్ద గల జీఎంఆర్ ఆరేనా లో అంగరంగ వైభవంగా వివాహం జరిగిన విషయం విదితమే. కళ్యాణ తంతు పూర్తయిన నేపథ్యంలో నేడు రిసెప్షన్ కు భారీ ఏర్పాట్లు చేశారు మంత్రి పువ్వాడ. ఖమ్మం ప్రజల కోసమే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ నందు సుమారు 20 వేల మంది ఒకేసారి భోజనం చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా 30 ఎకరాల్లో పార్కింగ్ స్థలాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు



చేశారు. వచ్చి పోయే అతిథులకు ఎక్కడ చిన్న ఇబ్బంది కలుగకుండా అదనపు డీసీపీ బోస్ నేతృత్వంలో పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. వివాహ రిసెప్షన్ నకు నూతన దంపతులు ఉదయం ప్రత్యేక హెలికాప్టర్ లో ఖమ్మం వచ్చి వేడుక ముగిసిన అనంతరం సాయంత్రం హైదరాబాద్ కు తిరిగి పయనమయ్యారు...

**నవదంపతులను ఆశీర్వదించిన ఎంపీలు, ఎమ్మెల్యేలు**

నూతన దంపతులను ఎంఎల్సీ తాత మధు, ఎంపి నామా నాగేశ్వర రావు, ఎంఎల్ఏ లు సండ్ర వెంకట వీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, రాములు నాయక్, మెచ్చా నాగేశ్వర రావు, బోల్లం మల్లయ్య యాదవ్, శంకర్ నాయక్, డోర్నకల్ బిషప్ (సీఎస్ఐ) పద్మారావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, మాజి ఎంఎల్ సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, జిల్లా పరిషత్ చైర్మన్ లు లింగాల కమల్ రాజ్, కొరం కనకయ్య, జిల్లా కలెక్టర్ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, అదనపు కలెక్టర్ లు స్నేహలత, మధు సుధన్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మాజి ఎమ్మెల్యే చంద్రావతి, సుడా చైర్మన్ విజయ్, ఖమ్మం ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, సీపీఐజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, పోలీస్ అధికారులు, టీఎన్జీవోస్, టీజీవోస్, వైద్యులు, మమత వైద్య విద్యా సంస్థల సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.